# అనుపమ




పేపరు తెరవగానే పెద్ద అక్షరాలతో, 'దేశ భద్రతకై, మీ భద్రతకై వదంతులు నమ్మకండి, ప్రచారం చెయ్యకండి' అన్న ప్రభుత్వం వారి హెచ్చరిక కొట్టవచ్చినట్టుగా కనబడింది. ఎంతటి సత్యమయిన సూక్తి అది!

బస్సు నందుకోవాలన్న, ఆత్రుతతో, సమయానికి ఆఫీసుల్లో హాజరవ్వాలన్న తొందరలో, అతి త్వరితంగా అడుగులువేస్తూ, చేతిలోని చేనులు లయబద్ధంగా వూగుతుంటే, మరో చేతితో చిన్న టిఫిన్ డబ్బాలు గట్టిగా పట్టుకుని, వేడిమికి నుదుటముత్యాల్లాటి చెమట బిందువులు మెరుస్తుంటే, చకచకా, అందంగా, ఆకర్షణీయంగా పరుగులుపెట్టే ఆ యువతుల్లో ఎవరిని చూసినా అనుపమే తళుక్కుమంటూ వుంటుంది. అవసరానికి కొందరు, కాలక్షేపానికి మరి కొందరు, సరదాకి కొంతమంది, ఆర్థిక స్వాతంత్ర్యంతోగానీ తమ వ్యక్తిత్వపు విలువ పెరగదనే అభిలాషలో మరికొందరు, ఎన్ని రకాల అభిప్రాయాలో, ఎంతటి వైవిధ్యమో, ఎంత చైతన్యమో! ఏదీ అనుపమ! ఆ తలపే నా గుండెని సూదులతో గ్రుచ్చినట్టుగా కుంగదీస్తుంది! నా కళ్ళు అపరాధభారంతో బరువుగా వాలిపోతాయి. పుణ్యానికి పోతే పాపం ఎదురౌతుందని తెల్సుంటే, తాడే పామై కరవగలదని గ్రహించగలిగివుంటే....విధి చేతిలోని పావులమని గుర్తెరిగి వుంటే....యిలా జరిగేది కాదేమో. అదెలా జరిగిందంటే....

నాలుగు సంవత్సరాల తర్వాత ఆ వూరికి ట్రాన్స్ఫర్ అయింది. అది మరే వూరో కాదు. మా రామం వున్న వూరే! చదువు మొదలుపెట్టి పూర్తయిందాకా ఒక్కటిగానే వుండి, జీవితాలు వెతుక్కోవటంలో విడిపోయిన గాఢస్నేహితులం. శశి నాకు స్నేహితుడి భార్య మాత్రమే కాదు దూరపు చుట్టరికంద్వారా శశికి నేను అన్న వరసౌతాను. పైగా వాళ్ళిద్దరి వివాహ కార్యక్రమంలో నేనో చిన్న పాత్ర నిర్వహించాల్సి వచ్చింది తప్పనిసరిగా!

ఆడపిల్ల 'అన్నయ్యా' అంటూ గారంగా, జాలిగా పిలవగానే ఐసయిపోయే నాలాటి మహానుభావులున్న ఈ పుణ్యభూమిలో శశికి మా రామంగాడికి మధ్య వార్తాహరుడుగా పని చెయ్యవల్సిన డ్యూటీ నా నెత్తిన పడింది. రామంది అదో రకం స్వభావం. చురుకుపాలే లేనట్టుగ మనిషి నిశ్చలంగా స్తబ్దుగా వుంటాడు. కానీ బుర్ర మాత్రం మహ చురుకైంది. నలుగురి దృష్టిలోనూ ట్రిమ్గా, టిప్టాప్గా కనబడాలన్న ధ్యాసే వుండేదిగాదు. అదే వాడిపట్ల బ్రహ్మాండమయిన ఆకర్షణ అయి కూచుంది. ప్రతి క్లాసులోనూ ఫస్టుమార్కులన్నీ ఎగరేసుకుపోయే రామాన్ని చూసి శశి మతే పోగొట్టుకుంది.

'మీ' బుద్ధావతారం మరీ అంత మొద్దావతార మేమిట్రా అన్నయ్యా!' అంటూ ప్రారంభించిన శశి, తన ప్రేమలేఖలకి ఆ బుద్ధావతారాన్నించి ఏ విధమయిన రెస్పాన్సు రాక, గందరగోళంపడి, నా బుర్ర చెడగొడుతుంటే నేను కల్పించుకోక తప్పలేదు.

'నాయనా రామచంద్రా! నీ అందానికి, తెలివికి మూర్ఛపోయి, బుర్రలు చెడగొట్టుకుంటున్న ఆడపిల్లల ప్రేమలేఖలకి కనీసం జవాబివ్వాలన్న ఇంగితం కూడా కరువైందిట్రా నాయనా' అంటే వాడు కెమిస్ట్రీ పుస్తకంలోంచి తలెత్తకుండానే 'ఏమిట్రా నీ గోల, అదేదో నువ్వే రాసి పారెయ్యకూడదట్రా నాలుగులైన్లు. పుణ్యం వుంటుంది' అన్న ఘనుడు వాడు.

అలాటి అవతారాన్ని తట్టి లేపి, ఇహలోకంలో పడేసి వాడి చేత శశికి, జవాబు రాయించేసరికి స్వర్గవాసులయిన మా పెద్దలంతా దిగివచ్చినంత పనయింది. వాడి ఇంగ్లీషు నోట్సులోని చివరిపేజీని పర్రున చించి రాయనని మొండికేసిన పెన్నుని కోపంగా విదిల్చి, కాగితంమీది ఇంకు ముద్దల్ని బ్లాటింగుపేపరుతో అద్ది, బరబరా నాలుగు లైన్లు గీకి 'ఫో తీసుకుపో' అంటూ నాకు మెహర్బానీ వెలగబెట్టి నవ్వుకుంటూ విసిరిన నట్టుగా నా మీద విసిరికొట్టి, చేతులు పులుముకుని, ఫిజిక్సు చదవటంలో మునిగిపోయాడు.

తన జాబుకి, జవాబునందించిన నన్ను చూసి కొండెక్కినంత సంతోషపడిపోయిన శశి, నా కిష్టమయిన పాలకోవా పళ్ళెంనిండా తెచ్చిపెట్టింది. ఉత్తరం పుచ్చుకుని సుడిగాలిలా గదిలోకి దూసుకుపోయి తలుపులేసుకున్న శశి, మరుక్షణమే ఎదురుగాలిలా తలుపులు

# పెద్దకథ

తోసుకొచ్చి, ఆ కాగితాన్ని నా పె సాన కొట్టి 'ఇదా నీ నిర్వాకం?' అంటూ ఏ స్తూ లోప లికిపోయిన ఆ పిల్లని చూసి విభ్రాంతుడి నయ్యాను. కారణ మేమ య్యంటుందా అని కాగితం విప్పి చూడగా—

'అయ్యా,

మీరెవరో నే నెరగను. మీ రాశారని విశ్వంగాడంటున్న ఉత్తరం ఏ మూలో, నోట్సుల్లోనో పెట్టి వుంటాన . జ్ఞాపకం రావటం లేదు. ఇంతకీ మీరే రాశారు! ఏదయినా నోట్సు కావాల్సివస్తే, మా విశ్వం గాడిని అడిగి తీసుకోవచ్చు. నే లేని సమయాల్లోనయినా సరే—

ఇట్లు
రావ ం.'

నవ్వాలో ఏడవాలో తెలి క ఆ కాగితాన్ని తీసికెళ్ళి రామంగాడి మొ ఖాన విసిరి కొట్టినప్పుడు, వాడు పుస్తకంల ంచి తలెత్తకుండానే, ఆ కాగితాన్ని మడి పుస్తకం అడుక్కి తోసి, "మళ్ళీ ఏ కావాల్రా నంత" అన్నాడు.

"నీ బొంద" అన్నాను అ మీద గుగ్గిలంలా మండిపడుతూ.

"సర్లే ఎక్కడుందో చూసి తీసుకుపో" అంటూ కెమిస్ట్రీ ప్రాక్టికల్ రీ ంగ్సు కాపీ చేస్తూ తాపీగా అన్నప్పుడు, వాడి బుర్ర మీద కపితీరా ఒకటి ఎందుకు వెయ్యలేదో నాకే అర్థంకాదు.

*     *     *

ఇదంతా ఎందుకు చెబుత న్నా నంటే మరో ఆరు నెల్ల తరువాత మం తల నొప్పంటూ ప్రాక్టికల్ క్లాసు గ్గొట్టి, శశి నమేతంగా మ్యాటినీ సినిమా కనిపించి నప్పుడు "కలో, వైష్ణవ మా " అంటూ పాడుకోబోతుండగా, శశి నవ్వి హస్యంగా, "నీ ఫ్రెండుకి స్టార్టింగ్ బులుందిరా అన్నయ్యా. స్పార్క్‌ప్లగ్ క్లీ చేసేప్పటికి బండి దోవలో పడింది" అ ప్పుడు ఓ వెర్రి నవ్వు నవ్వుతున్నట్టున్నా .

మేం ఫైనలియర్లో వున్న డు కూడా శనివారం ఉపవాసం మర్చిపో వెంకటేశ్వరుని భక్తునిలాగా, రోజు డిచి రోజు రెండు తావుల వుత్తరం రా టం మర్చిపోయేవాడు కాదు. వాడు రబరా రాసి



పారేస్తుంటే రెండేసి రోజులకి, అన్నెన్ని కబుర్లు ఎంత ప్రేమికులయితే మాత్రం ఎలా వుంటాయో, నా తల పగలకొట్టుకున్నా అర్థంకాని విషయం. కాదే ఏదీ కవిత కనర్హం అన్నట్టుగా, మనిషిలోని ఏ గుణం కూడా వృధాకాదు అని అప్పుడే తెల్సుకున్నాను. మరుసటి ఏడు నేను యూనివర్శిటీకి వెళ్ళి ఎమ్.బి.ఎ.లో చేరటం, రామం ఆర్థిక కారణాలవల్ల చదువు చాలించి, వుద్యోగంలో చేరిపోవటం, ఆ ఏడాదే రామం శశిల వివాహం అన్నీ వరుసక్రమంగా జరిగి పోయినాయి.

నాలుగేళ్ళ తరువాత నేను ట్రాన్స్‌ఫర్ మీద ఆ వూరికి వచ్చి నప్పుడు నవ్వుతూ, తుళ్ళుతూ, చెట్టాపట్టాలేసుకుని చిలకాగోరింకల్లా కలకల్లాడుతూ వుంటారనుకున్న ఆ దంపతుల్ని చూసినప్పుడు ఒక మనిషిని గూర్చిన అభిప్రాయాలు ఎంత ఘోరంగా ఫెయిలవగలవో అప్పుడే తెలిసివచ్చింది. ప్రేమ వివాహాలు కూడా ఎదురుతిరగ్గలవని అప్పుడే అర్థమయింది.

హేమ మరో ఆరునెలలవరకు పుట్టింటినుంచి రాబోని కారణాన, రామం, శశిల బలవంతంమీద వాళ్ళింట్లో ఓ సభ్యుడినికాక తప్పలేదు. నేను అద్దెకు తీసుకున్న ఇల్లు సామాను భరించటానికి. రాత్రిపూట నిద్రా కార్యక్రమానికి మాత్రమే ఉపయోగపడేది.

రామం సంసారం నేనూహించిన విధంగా కాక, వూహించ బోని విధంగా వుంది. శశిలో అంత కాఠిన్యం, రామంలో అంత బెదురు, నిరుత్సాహం ఎలా ప్రవేశించినాయో నా కవగతం కాలేదు. నాలుగు రోజుల్లోనే నాకా రహస్యం బోధపడింది. హోదా అంతస్తులు అంతగా లేని రామం శశిదృష్టిలో అసమర్థుడు. తెలివి తక్కువవాడు. చేతకానివాడు. బుద్ధావతారం. ఆ విషయాన్ని శశి అనుక్షణం మాట విరుపులో, కనుబొమ్మల చిట్లింపులో భూతద్దంలోంచి చూపినట్లుగా వెల్లడి చేస్తూండేది. రామం . బెదురుగా, సిరికిగా, ముడుచుకుపోతూ శశినించి తప్పించుకు తిరగటం అలవాటు చేసుకున్నాడు. ఆనాటి ప్రేమికులు రామం, శశిలకి సంసారంలోని ప్రథమ ఆకర్షణ, మోజు తీరిపోయి ఎదురయిన జీవితంతో తృప్తిపడలేక తమని తాము హింసించుకునే ఈనాటి ఆ ఇద్దరికీ పోలికేలేదు.

'శశీ త్వరగా వడ్డించు ఆలస్యమయిపోతోంది' అనేవాడు రామం.

'ఆహా, ఇంతోటి వుద్యోగానికి ఆలస్యం అయితే ప్రమాదం గాబోలు' ఆ ఎకసక్కెనికి, బాణం దెబ్బతిన్న వ్యక్తిలా విలవిల్లాడే వాడు రామం.

'శశీ త్వరగా తయారవు: పిక్చర్ మొదలు పెట్టేస్తారు. బస్సులు అందకపోతే కష్టం.' అనేవాడు రామం.

'మనం ధరుడురేం గాళ్ళమని మాటి మాటికి గుర్తు చెయ్య ఖర్లేదు. మనకోసం బారులు తీర్చి కార్లు వేచి వుంటాయని అనుకో లేదు లెండి' అనేది శశి. రామం గాలితీసిన బెలూనులా చప్పబడి, దిగాలు పడిపోయేవాడు.

నా కప్పుడే అర్థం అయింది. మగవాడి అదృష్టం సిరి సంపదల్లో, లేదని, ఆడది అనుకూలతలో వుందని.

కన్నె వయసులో ప్రతి ఆడపిల్ల రంగు రంగుల వూహా సౌధాల్లో నివసించే మాట నిజమే. ఆ వూహలన్నీ నిజాలవాలనీ ఆశించే మాట నిజమే: కానీ కన్న కలలన్నీ కల్లలనీ, నిజ జీవి రాజీపడలేక, తమతో ముడిపడిన మరో వ్యక్తి జీవితాన్ని ఇలా ఛిన్నం చెయ్యటం ఎంత దురదృష్టమో, ఎంత నరక సదృశమో అ భవించే వాడికి తప్ప మరొకళ్ళకి అర్థంకాదు.

తన ఇంట్లో తనే భయపడుతూ, బిక్కుబిక్కుమంటూ మాట మాట్లాడితే, ఏవాగ్బాణాన్ని ఎదుర్కోవాల్సొస్తుందో బెదురుతో. దొంగలా తప్పుకు, తప్పుకు తిరిగే రామాన్ని చూ నాలో ఏదో భరించలేని బాధ. రామం మెతకతనంపట్ల కో ఎదురు తిరిగి చెంపదెబ్బ వేసి శశి నోరుమూయిస్తే బాగుండు ఆశ. రామం జీవితాన్ని ఎలాగయినా ఓ దారిన పడెయ్యాలన్న ఆ నన్ను నిలవనిచ్చేది కాదు. శశిమూర్ఖురాలుకాదు. సున్నితంగా చె గ్రహించుకోగల తెలివివున్న వ్యక్తే. శశి వివేకాన్ని కప్పేసిన తెరని సున్నితంగా, అన్యాపదేశంగా హితవు మాటలతో గు ట్టుగా చెయ్యాలన్న ఆరాటం, రామం కళ్ళలో తిరిగి పూర్వపు సం షం, మెరుపు, చురుకు చూడాలనన్న తపన నన్నా పనికి గొల్పినాయి.

* * *

ఆ రోజు సినిమానుంచి ముగ్గురం తిరిగి వచ్చేసరికి పం అయింది. సినిమా అచ్చు రామం సంసారానికి ప్రతీకలా కాకపోతే రామానికి సినిమాలోని హీరోకున్నంత తెగువ, తెంపు 'ఛీ ఛీ బయటకి పోయినా ఏడుపు తప్పలేదు.' అంది భోజనాల దగ్గర. వెధవ 'సినిమా' అనికూడా అంది. సాధారణం వాళ్ళందరి కళ్ళూ ముక్కూ ఏకం చెయ్యగల ఆ సినిమా శశికి న లేదు.

'నాకు చాలా బావుంది. ఓ చక్కటి సత్యాన్ని చాటి చెప్పి గుడ్ డైరెక్షన్' అన్నాను.

'ఏవిటయ్యా ఆ సత్యం? తాగి తందనాలాడి సానికొం దూరమనేనా చెప్పింది?' అంది శశి వాదనకి దిగుతూ.

'ఆ తాగుడు తందనాలు నేర్చుకోవటానికి ఎవరు కారణ కారణాలేమిటో విడమర్చి చక్కగా చూపించాడు' అన్నాను దర్శ మెచ్చుకుంటూ.


రామం కుతూహలంగా పేపరు చాటునించి శశిని గమనిస్తూ చూస్తూనే వున్నాడు. 'ఏమిటయ్యా మహా కారణాలు! అసమ వెధవలు, మనసు గట్టిలేని వెధలు తాగి తందనాలాడక మరేం చేస్తారు' అంది శశి కోపంగా, నిరసనగా.

'నువ్వు అసలు కారణం గ్రహించినా తెలియనట్టుగా మాట్లాడు తున్నావు. వాడు అలా కావటానికి కారణం భార్యేగదా: ఏ సంసా మయినా స్వర్గం కావటానికిగానీ, నరకం కావటానికిగానీ కారణం ఆ యింటి ఆడదేనన్న సత్యాన్ని చాలా బాగా చెప్పాడు' అన్నాను.

'అవన్నీ కడుపునిండిన వాళ్ళు చెప్పే నీతులు. నాలుగు డబ్బులు రాబట్టుకోవటానికి చూపించే ట్రిక్కులు. మనసులోని కోరికలన్నీ జన్మకి తీరేవిగావని తెలిసిన ఏ భార్య అయినా భర్తని ఎలా సుఖ గలదో నా కర్థంగాదు' అంది ఆవేశంగా శశి.

'అక్కడే మనిషి తన విజ్ఞత చూపించాలి శశీ. ప్రతి మని జీవితంలో ఎన్నో ఆశలు, మరెన్నో కోరికలు వుంటాయి.

చిచ్చుబుడ్డి తయారుచేయడం ఇలా




సమరంలో ఒకొక్క ఆశే నిరాశవుతుంటే, ఒకొక్క కల కలలానే చెదిరిపోతుంటే, నిస్సహాయంగా చేతులు చాచి ఏడవటంగాదు చెయ్యవలసింది. తీరని అశాంతితో, అసంతృప్తితో జీవితాన్ని నాశనం చేసుకునే బదులు, ఎదురయిన పరిస్థితులతో రాజీపడి వున్నదాంట్లోనే సంతోషాన్ని అనుభవించటం నేర్చుకోవాలి. నువు సుఖపడి మరో మనిషిని సుఖపెట్టటానికి ప్రయత్నించాలి. కాలం అనేది ఎన్ని కలతలనయినా మాన్పుతుంది. నీ వ దున్న ఈ స్వల్ప జీవితాన్ని, ఏడ్చి వ్యధల పాలు చేసేకంటే నువ్వు నవ్వి, నలుగుర్ని నవ్వించు. అందులో మనిషికెంత తృప్తి దొరుకుతుందో నువ్వూహించలేవు.'

రామం చల్లగా పేపరు చేత్తో పట్టుకుని గదిలోకి జారుకున్నాడు. శశి నవ్వింది చాలా బరువుగా గులుగా, రామం వెళ్ళిన వేపే చూస్తూ.

'విశ్వం పరిస్థితుల్తో రాజీపడటం నువ్వు చెప్పినంత సులువు కాదు.' అంది మెల్లగా.

'విచక్షణా జ్ఞానం వున్న వాడికి, అసంభవం కాదు శశీ. మనసు దృఢపర్చుకోవటం ఒకటే కావాల్సింది.'

'ఉహూ' శశి తల ఊపుతూ పరాకుగా అంది.

'పోనీ ఉదాహరణకి నన్ను తీసుకో' అన్నాను సిగరెట్ వెలిగిస్తూ.

పరధ్యాసగా వున్న శశి ఉలిక్కిపడినట్లు నా వైపు ఆశ్చర్యంగా చూసింది.

'నువ్వా'? కడుపునిండిన వాళ్ళ మాటలు ఇలాగే వుంటాయిలే. వెనకాల లక్షలాస్తి వుంది. కడుపులో చల్ల కదలని వుద్యోగం, రంభలాటి భార్య కార్లు బంగళాలు వుంటే నేనూ ఇలాటి మాటలే చెపుతాను' అంది తేలిగ్గా నవ్వేస్తూ.

'మనిషికి డబ్బొకటే ముఖ్యంగాదు శశీ. మనసు కూడాకావాలి' అన్నాను రెండు క్షణాలాగి.

'నీకు కిరణ్ తెలుసా?' అన్న నా వైపు శశిఆశ్చర్యంగా, అనుమానంగా చూసింది.

'తెలియదు గదూ. ఎల వుంటుందో తెల్సా? నీ కంటికి ఎంతో అందమయిన అమ్మాయి కనిపించిందనుకో, ఆమే తప్పక కిరణ్ అయ్యుంటుంది. అంతకంటే కిరణ్‌ని ఏ విధంగా వర్ణించాలో నాకు తెలియదు. బాహ్య సౌందర్యమే కాదు. ఆ హృదయ సౌందర్యం కూడా కుసుమ కోమలమయినది.'

శశి మరింత ముందుకి వంగి కూర్చుని ఉత్కంఠగా వినసాగింది.

'ఇద్దరం మనసులు ఇచ్చి పుచ్చుకున్నాం. ఎన్నెన్నో బాసలు చేసుకున్నాం. మరెన్నెన్నో కోర్కెలతో, ఆశలతో సుందర హర్మ్యాలు నిర్మించుకున్నాం. కానీ అన్నీ క్షణంలో ఛిన్నాభిన్నమయినాయి. ఎందుకో తెలుసా? కిరణ్ మన కులం అమ్మాయిగాదు. ఆ పిల్లగుమ్మం తొక్కితే విషం తాగుతానంది అమ్మ. నాన్న గుమ్మానికి అడ్డుగా పడుకుని కిరణ్ చెయ్యందుకోవటానికి తన మీదుగా నడిచి వెళ్ళమన్నారు. ఆ సమయంలో నేనేం చెయ్యాలి? అటు కిరణ్, నా జీవితం. ఇటు కన్న తల్లిదండ్రులు, నా మీదే తమ ప్రేమ, ఆశలు అన్నీ నింపుకున్న నా జన్మదాతలు.

శశి కళ్ళు విప్పార్చి ఆశ్చర్యంగా చూస్తోంది. నేను బరువుగా. వూపిరి పీల్చుకొని, చేతిలోని సిగరెట్‌ని దూరంగా విసిరేశాను! నాలాటి పిరికివాళ్ళంతా ఏం చేస్తారో నేను అదే చేశాను. కిరణ్‌కి పరిస్థితులన్నీ విడమర్చి చెప్పాను. కన్నీళ్ళతో విడిపోయాం. అమ్మా, నాన్న చూసిన అమ్మాయి మెళ్ళో మూడుముళ్ళూ వేశాను బుద్ధిగా' నా కంఠం నాకే దిగులుగా విచారంగా ధ్వనించింది.

ఇప్పటి వరకు ఆశ్చర్యంలో మాటలు రానట్టుగా కూర్చున్న శశి, గట్టుతెగిన ప్రవాహంలా ప్రశ్నలు గుప్పించసాగింది.

'ఎవరా అమ్మాయి? ఎక్కడ పరిచయం అయింది?'

"నేను యూనివర్సిటీలో చదివేటప్పుడు. నా స్నేహితుడి చెల్లెలు. నేను శలవు రోజులన్నీ వాళ్ళింట్లోనే గడిపేవాడిని. ఆ ఇంట్లో నే పొందిన ఆత్మీయతకి, ఆప్యాయతకి నేను ఋణం తీర్చుకోలేను?"

"ఆ అమ్మాయి చదువుతూ వుండేదా?"

"అవును బి.ఏ. చదువుతూం డేది అప్పట్లో."

"తరవాత?"

"తెలియదు. ఎమ్.ఏ. కూడా చదివిందని విన్నాను."

"ఇప్పుడేం చేస్తోంది?"

"తెలియదు. బహుశా నా లాగే మరెవరినో పెళ్ళి చేసుకుని వుంటుంది. లేకపోతే వుద్యోగం చేస్తూ వుండి వుంటుంది."

"హేమకి తెలుసా ఈ విషయం?"

"ఊహూ!"

శశి మరింకేమీ అడగటానికి లేనట్టుగా మౌనంగా కూర్చుని నన్నే చూస్తోంది.

"ఇప్పుడు చెప్పు. డబ్బు హోదా, ఆస్తి, అంతస్తు వున్న వాళ్ళంతా అదృష్టవంతులేనంటావా? డబ్బు తప్ప మరేం అక్కర్లేదా జీవితానికి?"

శశి అలాగే మౌనంగా వుండిపోయింది.

"కానీ నేను మూర్ఖుడిని కాను శశీ. జరిగిపోయింది తలుచుకుని ముందు జీవితాన్ని వ్యర్థం చేసుకునేంత బలహీనుడిని కాదు. పరిస్థితులతో రాజీపడిపోయి, అవి నన్ను శాసించకుండా నేనే వాటిని అదుపులో పెట్ట కలిగాను. ఈ మనసుని అనుపమపట్టి కిరణ్ స్థానంలో హేమని ప్రతిష్టించుకున్నాను. చేజారిన జీవితాన్ని తలచుకుని, దేవదాసు లాగానో మజ్నులాగానో అయ్యేబదులు, నాకు దొరికిన జీవితాన్నే నాకు నచ్చిన విధంగా మలుచుకున్నాను. ఈనాడు హేమ నా ఎదురుగా వుంటే నాకు ఈ ప్రపంచంలో మరే విషయమూ గుర్తుకురాదు. నా సర్వస్వం హేమే! హేమలేని నా జీవితాన్ని నేను వూహించుకోలేను. నా కష్ట సుఖాల్లో పాలుపంచుకోవటానికి, నా జీవితంలోకి వెలుగులా ప్రవేశించిన హేమ నాకు దేవత' నా కంఠం మూగపోయినట్లయింది.

చాలా క్షణాలు మౌనంగా భారంగా గడిచిపోయాయి.

"నేను చెప్పిన మాట ఇప్పుడయినా ఒప్పుకుంటావా? అందని దానికి అర్రులు చాచి, నీ దురదృష్టానికి వగస్తూ, చేజిక్కినది వదులుకునే బదులు, దొరికిన దాన్ని అనుభవించటం నేర్చుకో. నీకు దొరికిన జీవితంలోనే ఆనందాన్ని వెతుక్కో. జీవితాన్ని ప్రేమించటం నేర్చుకో! నువు నవ్వి నీ చుట్టూ వాళ్ళని సంతోషపెట్టు."

శశి తలవంచుకుని కాలి బొటనవేలితో నేలని రాస్తూ కూర్చుంది పరాగ్గా. తలవంచుకున్న శశి వదనంలోని భావాలు స్పష్టంగా చూడలేకపోయాను.

* * *

ఆ తరువాత శశి వాళ్ళింట్లో నెలరోజులున్నాను. శశి ధోరణి కొంత మారినట్లనిపించింది. రామంమీద చీటికి మాటికి చిర్రుబుర్రులాడటం తగ్గిందనిపించింది. మౌనంగా తన పని తను చేసుకుపోవటం గమనించాను. రామం ఈ నెలరోజులుగా తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నవాడిలా కనిపించాడు. హేమ మా చిన్నారి సోనీని ఎత్తుకుని వచ్చింది. నేను నా మకాం మా యింటికి మార్చేశాను. నేను వెళ్ళే రోజు రామం నా బుజం చుట్టూ చెయ్యివేసి, నా చేతిని ఆప్యాయంగా నొక్కి 'థాంక్యూ బ్రదర్' అన్నాడు 'ఎందుకు? వెళ్ళిపోతున్నందుకా?' అంటూ నవ్విన శశితోబాటు నేను నవ్వకుండా వుండలేకపోయాను.

మరో ఆరు నెల్లు గడిచిపోయాయి. హేమ రాకతో, సోనీ సందడితో, నాకు తరచుగా విరామకాలమంతా ఇంట్లోనే గడిచిపోయేది. రామం, శశి వచ్చి వెడుతూండేవాళ్ళు. శశి తల్లి కాబోతోందని చెప్పింది హేమ. డాక్టర్ సలహామీద శశి మూడో మాసంలోనే తల్లిగారింటికి వెళ్ళిపోయింది. రామం మేనత్త వచ్చి వాళ్ళింట్లో వుండిపోయింది. మార్పులేకుండా నెమ్మదిగా జరిగిపోతున్న కాలం తిరిగి శ్రీధర్ దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరంతో చైతన్యాన్ని పుంజుకుంది.

"ఎవరీ శ్రీధర్?" అంటూ హేమ ఓ ఇన్‌లాండ్ కవర్ తీసుకువచ్చింది.

"అరె, శ్రీధర్ రాశాడా? ఎంతకాలమయింది వాడి సంగతులు తెలిసి" అంటూ ఆత్రంగా, ఆనందంగా కవరు విప్పాను.

"హాయ్ విభూ,

ఎవడా పీడనుకుంటున్నావా? నేన్రా! నేను! శ్రీధరాన్ని. గుర్తొచ్చానా? అమ్మయ్య! నువు ఆ వూళ్ళో వుంటున్నట్టుగా శేఖరం చెప్పాడులే! వాడే నీ ఎడ్రసుకూడా ఇచ్చాడు. ఆఁ? ఎలావున్నారంతా? క్షేమమే గదా! చిట్టిపాపటగదూ? నా శుభాకాంక్షలు.

అన్నట్టు అనుపమ గుర్తుంది గదూ? నా చిన్నారి చిట్టిపొట్టి చెల్లెలు. దానికీమధ్య కాస్త తల తిక్క పనులు ఎక్కువయ్యాయిలే! ఎవడో ఒకడిని పెళ్ళాడదుట! నచ్చినవాడినే అడుతుందిట! గోళ్ళు గిల్లుకుంటూ ఇంట్లో కూర్చోదుట! తన కాళ్ళమీద తనే నిలబడాలట! దానికి తగ్గట్టు ఆ మహానుభావుడెవడో ఇంతమంది పురుష పుంగవుల్ని వదిలేసి దానికా వుద్యోగం ఇవ్వనూ ఇచ్చాడు. ఇంతకీ ఆవిడగారు వెలిగించబోయే జాబ్ మీ వూరిలోనే! అందుకే నువ్వీ లేఖని అందుకోగలుగుతున్నావు. చిట్టిపొట్టి చిన్నారితోబాటుగా శనివారం దిగుతున్నాను. జాగ్రత్త. వదినగారికి వందనాలు.

నీ

శ్రీధర్


శ్రీధర్ తన చిలిపి ధోరణిలో రాసిన వుత్తరాన్ని చూసి హేమ నేను నవ్వుకున్నాం! శ్రీధర్ నాకెలాటి ఫ్రెండో, అనుపమతో నా పరిచయం, ఆదివారాలు వాళ్ళింట్లో చేసిన భోజనాలు, మా అమ్మని మరిపించే ఆప్యాయతని కురిపించే శ్రీధర్ అమ్మగారు, అన్నీ దొర్లినాయి మా సంభాషణలో.

"అనూ బి. ఎ. చదువుతూండేది అప్పుడు. ఎమ్. ఎ. అయిన తరువాత పి. హెచ్. డి. చేస్తానని అనేది. మగవాళ్ళకంటె ఆడవాళ్ళకి తెలివితేటలు ఎక్కువంటూ శ్రీధర్‌తో వాదించేది. ఆడపిల్లలు పప్పు రుబ్బినట్టుగా పాఠాలు రుబ్బి క్లాసులు కొట్టేస్తూంటారని శ్రీధర్ కవ్వించేవాడు. ఆడవాళ్ళకి లోకజ్ఞానం తక్కువనేవాడు. 'ఉగాండా ప్రైమినిష్టర్ ఎవరో చెప్పమనేది అనుపమ. తెల్లమొహాలేసే వాళ్ళం. ఒలెంపిక్ గేమ్స్ ఏ సంవత్సరంలో ప్రారంభం అయ్యాయో చెప్పమనేది. శ్రీధర్, నేను మొహమొహాలు చూసుకునే వాళ్ళం. పోనీ ఇండియాలో హెల్త్ మినిష్టర్ ఎవరో చెప్పమనేది నవ్వుతూ. ఇద్దరం ఏదో వంకని బయటకి పరిగెత్తేవాళ్ళం. 'లోకజ్ఞాన పండితులు' అంటూ నవ్వేది పకపకా.

అదో మధురయిన విద్యార్థి దశ. ఆ తీయటి, అపురూపమయిన అనుభూతులు తల్చుకుంటూ వుంటే, తిరిగి చిన్నవాళ్ళమై పలకా,

చిచ్చుబుడ్డి తయారుచేయడం ఇలా ఇలా

తర్వాత బంకమట్టితో బుడ్డిని మూసి బాగా ఆరబెట్టాలి!!



బలపం పుచ్చుకుని చదువు ప్రారంభించాలన్న వె ర్రికోరిక మహా ఆరాటపడుతుంది.

శనివారం శ్రీధర్, ునుపమ వచ్చారు. 'ఁరే, ఈ అమ్మా యేనా ఎంతో అల్లరి పిల్లని ప్పారు' అంది హేమ నవ్వుతూ. ఈ ఆరేళ్ళలో అనుపమ చాలా వ ారింది. ఎంతో అమాయ కంగా, మరింత నెమ్మదిగా, గంభీరంగా, ము లా వుంది.

ఆ వూరిలో వర్కిం వుమన్స్ హాస్టల్ ఏ లేనికారణాన, అనుపమకోసరం గది చూడ ానికి ప్రయత్నించాడు శ్రీధర్. కానీ నేనా ప్రయత్నాన్ని పడనివ్వ డు. మాకు లంకంత ఇ ంది. అనుపమ వేరే వుండటానికి వీల్లేదన్నా ు. ఆనాడు నేను వా ంట్లో పొందిన ఆదరం, ఆత్మీయత ఎలా మరిచిపోగలను! హేమ బలవంతంతో అనుపమ మా ఇంట్లోనే వు డటానికి ఏర్పాటయిం . అనుపమకి వీలుగా ఒక ప్రత్యేకమయిన గది ఏర్పాటుచేశాం. మనసులో శ్రీధర్ కూడా ఈ ఏర్పాటుకి ఆనంది వాడు. అతనికి చెల్లెలిని వంటరిగా వేరే వూరిలో విడిచివెళ్ళటం సుత ాము ఇష్టంలేదు. అయినా అనుపమ పట్టుదలమీద తప్పలేదు. ఆడ ాళ్ళ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల్ని, మితిమీరి పోతున్న ఆడంగుల్ని గురిం అనర్గళంగా గంటన్నరసేపు ఉపన్యసించాడు.

"అసలు దీనికిప్పుడు ద్యోగం ఎందుకురా విశ్వం?! లేకపోతే గడవదా?: తిండికి లేదా? గ డకి లేదా? బంగారు ిట్టితల్లిలా నీకు నచ్చిన అబ్బాయిని పెళ్ళాడు ల్లీ, ఎన్నివేలయినా ఫ వాలేదు అంటే వింటా?: ఉహూ! స్వేచ్ఛగా బతుకుతుందట. ఇప్ప వరకు జైల్లో వుందాంట?! తన కాళ్ళమీద ను నిలబడాలట! ఏం ఇప్పటివరకు మరొకళ్ళ కాళ్ళమీద నిల ుతోందా ఏం?! మనసుకి నచ్చినవాడు దొరికాక పెళ్ళాడుతుందట ారికినవాడిని నచ్చేట్టుగా చేసుకోలేదూ?" అంటూ ఎగిరెగిరి పడ్డాడు.

అదంతా కుహనా పమని అనుపమకి, నాకూ గూడా తెలుసు. అసలు వాడి వ త్తా తోనే అనుపమ చదువు, ఉద్యోగంలో చేరటం కూడా జరిగినాయి అనుపమ చిరునవ్వుతో అన్నగారి ఉపన్యాసాన్నంతా విని, 'ఏ ంటన్నయ్యా ఎప్పుడూ ఒక్కమాటన్నా మార్చకుండా అదే లెక్చర్ ద చుతూ వుంటావు పొలిటీషియన్‌లాగా' అంది గారంగా నవ్వుతూ, 'విని విని నీ మాటలన్నీ నాకు కంఠతా వచ్చేశాయి' అంటూ శ్రీధర్ కంఠశోషని ఒక్కమాటలో ఎగరకొట్టేసింది.

శ్రీధర్ సడెన్‌గా కూలయిపోతూ, 'సరే, సరే, నీ యిష్టం. ఎంత చెప్పినా కంఠశోషేగా మిగిలేది' అంటూ నవ్వేశాడు.

శ్రీధర్ వెళ్ళిపోతూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు చాటుగా. 'విశ్వం, అనూ చాలా సెన్సిటివ్ గాళ్‌రా! బయట వూళ్ళో ఒక్కతే ఎలా వుంటుందో ఏమోనని బెంగపడిపోయాను. నిన్ను చూసి కొండంత ధైర్యంగా వుందిప్పుడు. జాగ్రత్తగా చూస్తావుగదూ?' అంటూ నా చెయ్యి నొక్కి కళ్ళ నీరు తిప్పుకున్నప్పుడు. నేను నవ్వుతూ వాడి భుజంతట్టాను.'బ్రేవోబాయ్. ఆడపిల్లలంతా ముందడుగు వేస్తున్నందుకు సంతోషించక, ఆడపిల్లలా విచారిస్తున్నావేమిటి?' అంటూ ధైర్యం చెప్పాను.

'వదినగారూ, మా అనూ కొంచెం తిక్కపిల్లగానీ, అవసరం వస్తే చెవులు మెలిపెట్టి 'కీ' ఇవ్వటానికి వెనుకాడకండి' అంటూ హేమదగ్గిర శలవుతీసుకున్నాడు.

'మీ చెల్లెలికి ఏం భయంలేదు. మీరు నిశ్చింతగా వెళ్ళరండి. వచ్చేయేడాది ఈపాటికి అనుపమ పెళ్ళికూతురవకపోతే నన్నడగండి" అంది హేమ నవ్వుతూ.

"ఆ పుణ్యం కట్టుకుంటిరా, మీకు పుట్టబోయే అమ్మాయిని, నాకు పుట్టబోయే అబ్బాయికి కట్నం లేకుండా చేసుకుంటానంటే" అంటూ అందర్నీ నవ్వులతో ముంచెత్తుతూ, శ్రీధర్ వెళ్ళిపోయాడు.

అనుపమ రాకతో హేమకి సందడి ఎక్కువైంది. మా పాపని గారాబం చేసేందుకు మరో మెంబరు ఎక్కువైంది. అనుపమ కొత్త వూరికి, ఆఫీసు వాతావరణానికి అలవాటుపడింది. ఆదివారాలు రాము వచ్చేవాడు. నలుగురం కలిసి పేకాడేవాళ్ళం. సినిమాలకి వెడుతూ వుండేవాళ్ళం. ఏ ప్రోగ్రాములేని రోజున స్నేహితుల ఇళ్ళని చుట్టబెట్టి వచ్చేవాళ్ళం.

పాప మరీ విసిగించినరోజున హేమ ముద్దుగా విసుక్కునేది. "అనుపమా, నీ పనే హాయిగా వుంది. ఈ పెళ్ళి జంజాటం మహా బోర్ అనుకో. నాక్కూడా హాయిగా నీలాగా వుద్యోగం చెయ్యాలని

వుంది" అనేది.

"అంత పని చెయ్యకు వదినా తా చెడ్డకోతి సామెతలాగా మా అన్నయ్యొచ్చి జాబ్ లేదు గీబ్ లేదు పదఇంటికి అంటూ లాక్కుపోతాడు" అంటూ భయం నటిస్తూ పాపని ఎత్తుకుని ఆడించేది.

నాలుగయిదు నెలలు గడిచిపోయినంటాయి. ఆరోజు అందరం పార్కులోంచి బయటికి వస్తుండగా "హలో అనుపమా" అంటూ అతను మా దగ్గరగా వచ్చాడు. అనుపమ మొహం సంతోషంతో కళకళ లాడింది.

భారీగా, అందంగా వున్నాడు. "ఈయన ప్రసాద్‌గారు, మా కంపెనీలో పర్సనల్ ఆఫీసరుగా ట్రాన్స్‌ఫర్‌మీద వచ్చారు" అంటూ పరిచయం చేసింది.

ప్రసాదు రామాన్ని వెంటనే గుర్తు పట్టాడు. "అరే మీరు మా శశికి.... నేను ప్రసాదునండీ గుర్తు పట్టలేదా? మీ పెళ్ళిలో మీకు కిళ్ళీలో చింతపిక్కలుపెట్టి ఇచ్చింది నేనండీ" అంటూ తన బంధుత్వాన్ని చెప్పాడు. ప్రసాద్ శశికి పిన తల్లి కొడుకుట.

రామం తన పెళ్ళిరోజు గుర్తు చేసుకుని నవ్వేశాడు. "అయితే మిమ్మల్నే నన్నమాట మా శశి రోజూ తల్చుకుని నవ్వుతుంటూ వుంటుంది."

ప్రసాదుని వీలున్నప్పుడు మా యింటికి రమ్మని ఆహ్వానించి వచ్చేశాం. మరునటి ఆదివారం ప్రసాద్ మా యింటికి వచ్చాడు. అదే సమయానికి రామం కూడా వున్నాడు. ఆ రాత్రి వాళ్ళిద్దరుకూడా మా ఇంటిలోనే భోజనం చేశారు. ప్రసాద్ చాలా సరదా అయిన మనిషి. నవ్విస్తూ ఖబుర్లు చెప్పాడు.

ఆ రాత్రి హేమ నవ్వుతూ దగ్గరగా వచ్చి "చూశారా? నే చెప్పిన జోశ్యం నిజం అయింది." అన్నది.

"ఏ విషయంలో?" అన్నాను లైట్ ఆఫ్‌చేస్తూ.

"మీ అనుపమాదేవి తల మునకలుగా ప్రేమలో పడింది" అన్నది హేమ.

"నీతో చెప్పిందా?" అన్నాను ఆత్రంగా.

"మీరో పిచ్చి మనిషి. నేను ప్రేమిస్తున్నాను అని ఎవరయినా చెప్పుకుంటారా?" అంది నా తెలివితక్కువకి విసుక్కుంటూ.

"మరి నీకెలా తెలుసు?"

"ఎలా యేవిటి? ఆ పిల్ల కళ్ళే చెబుతున్నాయి ఆ విషయం" అంది.

"గుడ్, గుడ్. మరి నాకు చెప్పలేదే ఆ కళ్ళు" అన్నాను హాస్యంగా.

"కళ్ళు తెరిచి చూడండి మీకూ చెప్తాయి. అక్కడే మీకూ, మాకూ తేడా" అంది చివరి మాటల్ని వత్తి పలుకుతూ.

"ఇంతకీ ప్రసాదేనా?"

"ఆహా!"

"కుర్రవాడు మంచివాడల్లేనే వుంది. శ్రీధర్‌కి రాస్తావూ?" అన్నాను.

"బావుంది సంబడం. అలా లేదు చూలూ లేదన్నట్టు ఆ అమ్మాయేం చిన్న పాపాయా? లోకజ్ఞానం తెలిసి సంపాదించుకుంటున్న పిల్ల. మనం తొందరపడటం దేనికి?'' అంటూ హితవు చెప్పింది.

ఆ తరువాత హేమ మాటలు నిజమేనని నిరూపిస్తూ, ప్రసాద్ అనుపమ తరచుగా కలిసి కనిపిస్తూవుండేవాళ్ళు. షాపుల్లోనూ, పార్కులోంచి తిరిగివస్తూ, బస్సు స్టాపుల దగ్గర జంటగా కనిపిస్తూవుండే వాళ్ళు. అనుపమ తామిద్దరి పరిచయాన్ని రహస్యంగా వుంచాలని ఏమాత్రం ప్రయత్నించలేదు. మా దగ్గర ఆమె ప్రవర్తన ఎంత నెమ్మదిగా వుండేదో, ప్రసాద్ వచ్చినప్పుడు కూడా ఆమె అంతే నిండుగా వుండేది. ప్రసాద్ రాకతో కళకళలాడే ఆ మొహం చూసి హేమ జోస్యం నిజమేనని నేను కూడా ఒప్పుకున్నాను. శెలవు రోజుల్లో, ఆదివారాల్లో ప్రసాద్ వచ్చినప్పుడు అతని చమత్కారపు కబుర్లతో గంటలు నిముషాల్లా నవ్వులతో సంతోషంగా గడిచిపోయేది.

* * * *

మరో అయిదు నెలలు గడిచినాయి. శశి పసివాడిని ఎత్తుకు వచ్చింది. రామం ఆ రోజు మా అందరికీ విందుచేశాడు. హేమ అనుపమని శశికి పరిచయం చేసింది. అనుపమ ఉద్యోగ వివరాలు చెప్పింది.

"మీది వైజాగా అయితే?" అంది శశి అనుపమతో.

"అవును. మీ అన్నయ్యా, వాళ్ళన్నయ్యా యూనివర్సిటీలో వుండగా క్లోజ్ ఫ్రెండ్స్‌ట. మీ అన్నయ్య పేరుకి హాస్టల్లో వున్నా శెలవు రోజులన్నీ వీళ్ళింట్లోనే గడిపేవారట. నువ్వు శ్రీధర్‌గారిని చూడలేదుగదూ? చాలా సరదా మనిషి'' అంది హేమ.

హేమ మాటల్ని విన్న శశి అనుపమని పరిశీలనగా చూస్తూ, "పేరేమిటన్నావు? కిరణ్?" అంది.

"కాదు అనుపమ! తను వచ్చిన తరువాత భలే పొద్దు పోతోందిలే. నోట్లో నాలిక లేనట్లుగా అలా కనిపిస్తుందిగానీ, మహా చురుకయిందిలే!" అంది హేమ అనుపమని కొంటెగా చూస్తూ. "వదినకి ఉత్ప్రేక్షాలంకారం చాలా ఇష్టంలెండి. ఆవిడ మాటలు నమ్మకండి." అంది అనుపమ నవ్వుతూ.

"ఇంతకీ ఏ కులం? మనవాళ్ళేనా?" అంది శశి.

ప్రసాద్ అడ్డుపడ్డాడు. "ఇదుగో శశీ. అచ్చమయిన ఆడదానికి మల్లే ప్రశ్న వేస్తున్నావుగానీ, మా నోరు తియ్యబడేసేదేమయినా వుందా? లేకపోతే ఇంటికి పిల్చి ప్రశ్నలతో కడుపునింపి పంపేస్తావా?" అంటూ జోక్ చేశాడు.


శశి అందరికీ ఫలహారపు ప్లేట్లు అందిస్తూ, అనుపమని చూపి "అవునూ, మీరింతవరకు పెళ్ళెందుకు చేసుకోలేదూ!" అంది.

ఆ ప్రశ్న విని అందరి చూపులు అనుపమవైపు తిరిగినాయి ఒక్క క్షణం. అనుపమ ఇబ్బందిగా చూస్తూ మెల్లగా నవ్వేసింది. శశి ప్రశ్నలు నాకు మహ చిరాగ్గా వున్నాయి.

"ఎందుకేవిటి? ఇంకా ముహూర్తంవేళ రాలేదు గనుక" హేమపరిస్థితిని గమనించి నవ్వులాటగా ఆ మాటని దాటేసింది.

రామం నాకోసం ప్రత్యేకంగా తెప్పించిన బజ్జీల్లోని మిరపకాయని కసిక్కున కొరికి, నోరు మండి, "ఇంతకీ మీ సుపుత్రుడు తియ్యటివాడా? కారంవాడా? చెప్పు తల్లీ!" అన్నాను గ్లాసుడు నీళ్ళు

ఇదే చిచ్చుబుడ్డి!




గటగటా తాగి.

"రామంగారిలా తియ్యగా, మా శశిలా కారంకారంగా వుంటాడు" అన్నాడు ప్రసాద్ నవ్వుతూ.

"మేమమామలా హనుమంతు వారిలా" అంటున్న శశి మాటలు మా నవ్వుల్లో, పసివాడి ఏడుపుల్లో కలిసిపోయాయి.

"ఇదుగో అమ్మాయ్, నేనింకా పెళ్ళి కావల్సినవాడిని. మవ్విలాట్లే బిరుదులన్నీ అంటగట్టావంటే వచ్చే అమ్మాయి కాస్తా బెదిరిపోతుంది. నేను నిజంగా వీరాంజనేయుల్లాగానే మిగిలిపోతాను" అన్నాడు ప్రసాద్.

అందరి నవ్వులమధ్య ప్రసాద్ అనుపమల దృష్టి ఒక్క క్షణం కలుసుకుని విడిపోవటం, అనుపమ మొహం గులాబీ మొగ్గలా ఎర్రరక్తంగుని ఫులుముకోవటం నా దృష్టిని దాటిపోలేదు.

*　　　*　　　*

శశి మధ్యాన్నం సమయంలో బాబుని తీసుకుని మా ఇంటికి వచ్చేది. మధ్యల్లో హేమే పాపని తీసుకుని వాళ్ళింటికి వెడుతూ వుండేది. మేం ఆఫీసుల్నుంచి తిరిగి వచ్చే సమయానికి ఇళ్ళకి చేరుకునేవారు.

చాలా రోజులకిగానీ అనుపమ ఇదివరలా సరదాగా నవ్వుతూ వుండటంలేదని, ఇంట్లో వున్న సమయంలో ఎక్కువకాలం తన గదిలోనే గడుపుతోందనిగానీ గమనించలేకపోయాను.

నేనా విషయం హేమతో ప్రస్తావించినప్పుడు హేమ చటుక్కున కళ్ళెత్తి చురుగ్గా చూపింది. "ఏమో? నేనా విషయం మీ అంత శ్రద్ధగా గమనించలేదు" అంది.

"పాపం వాళ్ళ ఇంటిమీద గాలి మళ్ళిందేమో? రెండురోజులు సెలవుపెట్టి వెళ్ళివస్తుందేమో?" అన్నాను.

"ఆ సలహాలు, సంప్రదింపులు మీరు ఇస్తేనే బాగుంటాయి" అంటూ హేమ గదిబయటికి వెళ్ళిపోయింది. ఎందుకో హేమ సరయిన మూడ్‌లో లేదనిపించింది.

ఆ రోజు ఏదో మహమ్మదీయ పండుగ మూలాన శెలవు వచ్చింది. అందరం కలిసి పార్కుకి వెళ్లాము. పార్కుదగ్గర కలుస్తానన్న ప్రసాదు రాలేదు. నేను రామం పార్కుచుట్టూ ఓ రౌండుకొట్టి మిరపకాయల బజ్జీలు, మరమరాల మసాలా పొట్లాలు కొని తీసుకు వస్తున్నాం. హేమ పాపని, బాబుని దూరంగా కూర్చోపెట్టి ఆడిస్తోంది. శశి అనుపమని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మా ముందుగా వున్న చెట్లచాటునించి అనుపమ అయిష్టంగా సమాధానాలు చెప్పటం గమనించాను.

"విశ్వం మీ ఇంటికి తరుచు వచ్చేవాడా?"

"ఆఁ, అన్నయ్యతో చాలా స్నేహం."

"మీ ముగ్గురు కలిసి సినిమాలకి, షికార్లకి వెడుతుండేవారా?"

"అప్పుడప్పుడు."

"నువ్వా పత్రికలో చదువుతున్నావా? ప్రేమించినవాడిని పెళ్ళాడలేని ఆడపిల్ల అవస్థ ఎలా వుంటుందో ఎంత చక్కగా చెప్పిందో రచయిత్రి" అంటోంది శశి.

"ఏమో! నేనా పత్రికలు అంతగా చదవను." అనుపమ లేచి మావైపు రాబోయింది.

"మీవాళ్ళు నీ పెళ్ళి ప్రయత్నం చెయ్యటంలేదా?" శశి విడవకుండా వెనకనించి ప్రశ్నిస్తూనేవుంది. ఏం ఆడవాళ్ళు!

"ఏం ఇవాళ రామం చిక్కలేదా? అనుపమని పట్టించావు?" అన్నాను దగ్గరగా వస్తూ.

శశి తెల్లబోయి, అంతలోనే నవ్వేస్తూ "సరే ఆవిడకి వత్తాసు నువ్వొచ్చావు గదా? ఇహ నేను తప్పుకోవచ్చు" అంటూ హేమవైపు చూసింది. హేమ ఇదేం పట్టించుకోనట్టు తన ధ్యాసలో తనుంది. ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు చిన్నబోయిన అనుపమ మొహం చూసి శశిమీద ఎంతయినా కోపం వచ్చింది. ఆ రాత్రి హేమతో స్పష్టంగా చెప్పాను. అనుపమని అలాటి ప్రశ్నలతో వేధించవద్దని శశికి గట్టిగా చెప్పమని. హేమ నన్నోసారి పరిశీలనగా చూసి "మీరే చెప్పండి శశితో" అంది పాపని తీసుకువెడుతూ.

నాకా క్షణంలో ఆడజాతి అవలక్షణాలన్నిటినీ దులిపేస్తూ ఓ పెద్ద వ్యాసం రాసిపారేయాలన్నంత కోపం వచ్చింది. చిరాగ్గా కళ్ళుమూసుకు పడుకుని, హేమ మంచాన్ని కాలితో ఓ తన్ను తన్ని కోపం తగ్గించుకునే ప్రయత్నం చేశాను.

*　　　*　　　*　　　*

శ్రీధర్‌కి వైజాగ్‌నించి హైదరాబాదుకి బదిలీ అయింది. హైదరాబాదు వెడుతూ ఇక్కడ దిగాడు అనుపమకోసరం. అప్పుడే నేను చూచాయగా ప్రసాద్ విషయం ప్రస్తావించాను శ్రీధర్‌తో. శ్రీధర్ చాలా ఉత్సాహంగా ప్రసాద్ వివరాలన్నీ అడిగాడు. నాకు తెల్సినంతవరకు చెప్పాను.

"అయితే అనుపమని అడిగేస్తానుండు." అంటూ లేవబోయాడు.

"తొందరపడకు భాయి. నీవూరు ఒచ్చినప్పుడు అనుపమ అతన్ని గురించి ఏమీ చెప్పలేదా?" అన్నాను.

"లేదే. విశ్వం, అనూ ఇదివరకన్నంటే ఎందుకో చాలా సీరియస్‌గా వున్నట్టు అనిపించటంలేదూ?" అన్నాడు. నాకు వచ్చిన అనుమానమే శ్రీధర్‌కి వచ్చింది. అవునన్నాను.

"నేను లేని సమయం చూసి శ్రీధర్ అనుపమతో ప్రసాద్ విషయం కదిపాడట. కానీ అనుపమ ఎలాటి తడబాటులేకుండా 'కొంత కాలం అయిన తరువాత తనే ఆ విషయం చెప్తానన్న'దట. శ్రీధర్ వెడుతూ ఆ విషయం చెప్పాడు. మరో విషయం కూడా చెప్పాడు. అనుపమకి ఆఫీసు దూరంగా వుందని, ఆఫీసు దగ్గర్లోనే ఏదైనా రూము తీసుకు వుంటే బాగుంటుందేమోనని అందట. శ్రీధర్ ఆ ఆలోచనకి ఒప్పుకోలేదట. డబ్బుకి వెనకాడకుండా రిక్షాలో వెళ్ళమన్నాట్ట. నా దగ్గర వుంది కనుకనే తను నిశ్చింతగా వదిలి వెడుతున్నానని, అలాటి ప్రయత్నమేదీ చెయ్యవద్దని గట్టిగా చెప్పాడు. ఇది నేను కొత్తగా విన్న వార్త! కానీ నా అంతరాంతరాల్లో అనుపమ మరో చోటికి వెళ్ళదలుచుకున్న కారణం ఆఫీసు దూరమవటం మాత్రమే కాదని అనిపించసాగింది. హేమతో ఈ విషయం చెప్పినప్పుడు "మీరు చూస్తూనే వున్నారు గదా! నేనేం ఆ అమ్మాయితో దెబ్బలాడటం లేదు. అందరి మనసుల్లో ఏముందో దూరి చూడటానికి నేనేం దేవతని కాదు గదా!" అంది. ఈమధ్య హేమకి ఇలా పుల్లవిరిచినట్టుగా మాట్లాడే అలవాటు ఎలా వచ్చిందో నాకు అర్థంగాకుండా పోయింది.

* * * *

ఆ రోజు చీకటిపడిపోతున్నా అనుపమ ఇంటికి రాలేదు. నేను ఆత్రంగా టైము చూస్తూనేవున్నాను కారణం ఏమైవుంటుందా అని. "వస్తుందిలెండి. ఎందుకంత కంగారు. పసిపాపాయి కాదు గదా!" అంది హేమ.

కానీ నా మనసు ఆగింది కాదు. పేపర్లలో ఒంటరి ఆడవాళ్ళ మీద జరుగుతున్న అత్యాచారాలన్నీ వరసగా గుర్తుకు రాసాగినాయి. మరో అరగంట చూసి స్కూటర్ తీసుకుని అనుపమవాళ్ళ ఆఫీసుకి వెళ్ళాను. అనుపమవాళ్ళ సెక్షను ఇంకా పెళ్ళివారిల్లులాగా లైట్లతో వెలుగుతోంది. అప్పుడే అనుపమ ప్రసాదు బయటకి వస్తున్నారు. అనుపమని చూశాక తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

"అరె! మీరే వచ్చేశారా! రేపు సడన్‌గా ఆడిట్ జరుగుతుందని తెల్సింది. దాంతో ఆలస్యం అయింది." అంది అనుపమ నొచ్చుకుంటూ.

"ప్రసాద్‌గారు తోడుంటారని తెలిస్తే పరిగెత్తుకొచ్చేవాడిని కాదు." అన్నాను మెల్లిగా నవ్వుతూ ప్రసాద్‌నుద్దేశించి, ఇంతవరకు ప్రసాద్ ఒక్క మాట గూడా మాట్లాడలేదన్న విషయాన్ని గమనిస్తూ.

"ఫోను చేస్తే పోయేదానికి ఏకంగానే వచ్చేశారే!" అన్నాడు అప్పుడు.

"నాకా ఫోను సంగతే తట్టలేద్సు. శ్రీధర్‌కి ఈ విషయం తెలిస్తే నా పీక పట్టుకుంటాడు. మా చెల్లెల్ని చీకట్లో వదిలేశావా అంటాడన్న భయం తప్ప మరో ఆలోచనే రాలేదు" అన్నాను.

"ఇదంతా అన్నయ్యా మీది భయం మాత్రమేనన్నమాట!" అనుపమ మెల్లిగా నవ్వుతూ అంది. నేను నవ్వేశాను.

"ఇదిగో మీ ఆడవాళ్ళలా అక్షరం అక్షరం విడగొట్టి అర్థాలు తియ్యకూడదు" అన్నాను.

"గుడ్‌నైట్ నేను వస్తాను. బహుశా ఆవిడ మీతో వస్తుందనుకుంటాను" అంటూ రెండడుగులు వేశాడు ప్రసాద్.

"ఇంత రాత్రి ఇంక బస్ కోసం వెయిట్ చెయ్యటం ఎందుకు నేనెలాగో వచ్చాను కదా! మీరీ మధ్య కనిపించటంలేదే!" అన్నాను.

ప్రసాద్ నా మాట వినలేదో, విన్నా జవాబు అనవసరం అనుకున్నాడో ఏమో తెలియదు 'గుడ్‌నైట్' అంటూ వెళ్ళిపోయాడు.

ఇవాళే కొత్తకాదు. ఇదివరకు గూడా దోవలో కలిసినప్పుడు అనుపమ నాతో రావటం అలవాటేను. మార్కెట్ మీదుగా వస్తుండగా హేమ పాపకి టానిక్ అయిపోయిందని చెప్పిన విషయం గుర్తు కొచ్చింది. మెడికల్‌షాపు ముందు ఆగి మందు తీసుకుంటున్నాను. అనుపమ స్కూటర్ దగ్గర నిలబడి వుంది. హఠాత్తుగా రోడ్డు కటు వైపునించి 'విశ్వం' అన్న కేక. రామం కూరల సంచీతోనూ శశి బాబునెత్తుకుని మా వైపు రావటం చూశాను. శశిదగ్గరగా వచ్చి అనుపమని, నన్ను మార్చి, మార్చి చూస్తూ 'హేమేది?' అంది.

రాలేదన్నాను. 'మీ ఇద్దరే వచ్చారా?' అంది అపనమ్మకంగా. నేను లోలోపల విసుక్కుంటూనే జరిగింది చెప్పాను.

'ఓహో!' అంటూ శశి కనుబొమ్మలెగరేసిన తీరుకి అనుపమ మొహం ఎఱ్ఱబడటమేగాక, నాకే అసభ్యంగా తోచింది. రామం దేవుడిలాగా అడ్డుపడ్డాడు 'వానొచ్చేట్టుగా వుంది. త్వరగా పోదాం పద' అంటూ తొందర చేసి శశిని బస్సు స్టాపువైపుగా తీసికెళ్ళి నా నెత్తిన పాలుపోసినంత పని చేశాడు.


"రేపొస్తానని హేమతో చెప్పు" అంటూ వెనక్కి తిరిగి ఓ కేక పెట్టింది శశి.

మధ్య దోవలోనే బెదిరిస్తున్న మేఘాలు కాస్తా ఆడవాళ్ళ కన్నీరులాగా జలజల రాలడం మొదలుపెట్టి ఒక్క క్షణంలోనే మన్నూ మిన్నూ ఏకం చేసినట్టుగా కురవసాగింది. ఇంటికి వచ్చేసరికి అనుపమ నేను పూర్తిగా తడిసిపోయాం. నీళ్ళోడుతున్న శరీరాలతో లోపలి కడుగుపెట్టిన మమ్మల్ని చూసిన హేమ గిరుక్కున తిరిగి లోపలికి వెళ్ళిపోయింది.


* * *

దీపావళి బోనస్‌లు అందాయి. హేమ నేను షాపింగ్‌కి వెళ్లాం. హేమ షాపంతా తిరగేయించి, రెండు గంటల సేపటికి ఓ చీర సెలక్ట్ చేసింది. చంద్రుడి మీద అడుగుపెట్టినంత సంతోషంగా, 'బావుందా ఈ చీర? అబ్బ ఒకటీ సరయిన డిజైనే లేదు' అంది అతికష్టపడి పోయినట్టుగా.

బాగాలేదనే ప్రసక్తే లేదుగాబట్టి బావుందన్నాను. 'మరోటి



ఇదా చిచ్చుబుడ్డి!



'తీసుకో అనుపమకి కూడా' అన నుం.

హేమ మొహంలో సంతోషమంతా చేత్తో తుడ్చిన తీసేసి నట్టుగా అయింది. చురుగ్గా కళ్ళె త్తి చూసింది.

"తీసుకో పాపం మనింట్లో మనిషిలాగా వుంటోంది. రేపెలాగో పండగకి వెళ్ళిపోతోంది గదా వాళ్ళ వూరు" అన్నాను అనునయంగా, హేమ మారు మాట్లాడకుండా ఓ రో చీర తీసిపెట్టింది. హేమకి రభస చేసే గుణం ఎప్పుడూ లేదు. ఆ గంభీరతే అప్పుడప్పుడు నన్ను భయపెడుతూ వుంటుంది. అంతకంటే ఏడ్చి రాగాలు పెట్టి రభస చేస్తేనే మనసు తేలిగ్గా వుంటుందేమోననిపిస్తుంది.

మేము షాపులోంచి బయటికి వస్తుంటే రామం, శశి, ప్రసాదు లోపలివస్తూ ఎదురయినారు.

"అరే, మా కంటే ముందే మీ షాపింగ్ అయిపోయిందా? ఏవేం కొన్నావు? కొత్తరకాలేమన్నా వున్నాయా?" అంటూ హేమ చేతిలోని పేకెట్లు లాక్కుని, చీరలు బయటికి లాగి, ఎత్తిపట్టి నాణ్యాన్నిచూస్తూ, ధరెంతో అంచనావేస్తూ చాలా బాగున్నాయని మెచ్చు కుంటూ ధరెంతో అడిగింది. హేమ చెప్పింది విని "ఆశావా మా అన్నయ్యని అమాయకుడిని చేసి ఒఖసారే రెండు చీరలు ఇంతింత ఖరీదువి కొనిపించేసుకున్నావు; అదుగో ఈయనా వున్నారు. పట్టి పట్టి గిపి, గిపి బేరాలాడటానికి'' అంటూ హాస్యంగా రామం నిగ్గూడా ఓ చురక అంటించింది.

"నీకు రెండు రంగులూ బాగా నప్పుతాయిలే" అంది. శశి "ఒకటి అనుపమకి" అంది హేమ · ముభావంగా. శశి ఆశ్చ ర్యంగా నోరు తెరిచి, కళ్ళు పెద్దవిచేసి హేమ వైపు చూసిన దృశ్యం మర్చిపోలేను.

"సరే వస్తాం" అంటూ హేమ అసహనంగా ముందుకి కదలినా శశి విడిచి పెట్టలేదు. హేమ చేతిలోని చీరెలు లాక్కుని నా పక్కగా నుంచున్న ప్రసాద్ దగ్గరగా వచ్చి 'చూశావా? విశ్వం, హేమకి, అనుపమకి కొన్న చీరెలు' అంటూ మడతలు విప్పి చూపించి ధరలు చెప్పింది. అంతటితో వూరుకో లేదు. 'మా అన్నయ్యకి అనుపమంటే ఎంతో ప్రేమ, అభిమానమూను. నే చెప్తే నువ్వు నమ్మలేదుగానీ' అంది ఎంతో అమాయకంగా.

ప్రసాదు మొహం మబ్బులు కమ్మినట్టుగా క్షణం రంగు కోల్పోవటం గమనించి చికాకు పుట్టుకొచ్చింది. ఆడవాళ్ళు అమాయ కత నటిస్తునే మాట విరుపులోనే నిప్పుని రాజెయ్యగలరని నేను అప్పటికీ గ్రహించలేకపోయాను. బిల్లు చెల్లించే నెపంతో కౌంటరు వైపు నడిచాను. హేమ అప్పుడే షాపు బయటనుంచుని నా కోసం ఎదురు చూస్తోంది. వచ్చేటప్పుడు వున్న హుషారు హేమలో రవ్వంత కూడా మిగల్లేదు. ముభావంగా, మౌనంగా వున్న హేమని చూసి, అనుపమకి చీర కొనటంలో నేను పొరపాటు చెయ్యలేదుగదా అనిపించసాగింది. ఆడవాళ్ళ మనసులు ఇంత ఇరుకు మన స్తత్వాన్ని ఎలా అలవరచుకుంటాయో, చూస్తూ వుంటే విచిత్రంగా వుంటుంది.

ఇంటికి వచ్చేసరికి అనుపమ ఆఫీసునుంచి వచ్చినట్టుంది. మర్నాటి ప్రయాణానికి సర్దుకుంటోంది. వాళ్ళకికూడా ఆ రోజే బోన సులు అందినాయట. పాపకి తను తెచ్చిన ఖరీదయిన గౌన్లు, ఆట సామాన్లు ఇచ్చింది. అవి చూశాకయినా హేమ తన ప్రవర్తనకి సిగ్గు పడుతుందేమో ననుకున్నాను. మాట మాత్రం అనలేదు. 'బాగున్నాయి ఎందుకింత ఖరీదుపెట్టి?' అంది హేమ.

"ఆ మాట అనవల్సింది మీరు కాదు. పాప అన్నప్పుడు చూద్దాం" అంటూ నవ్వి పాపని ముద్దు పెట్టుకుంది అనుపమ.

అనుపమ వారిస్తున్నా వినకుండా హేమ బొట్టుపెట్టి చీర యిచ్చి నప్పుడు ఆ కళ్ళనిండా గిర్రున తిరిగిన నీళ్ళు నేను గమనిస్తూనే వున్నాను. ఆ రోజే అనుపమ వాళ్ళ వూరు వెళ్ళిపోయింది.

* * *

అనుపమ ఊరినించి తిరిగి రాకముందే శ్రీధర్ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

"హాయ్ విశూ,

ఆల్ ఓ. కే? అనుపమ మరి నాలుగురోజుల్లో బయల్దేరి వస్తా నని రాసింది. మా చిన్నారిపొన్నారిని పువ్వుల్లో పెట్టి చూస్తున్నందుకు కృతజ్ఞతలురా బ్రదర్. ఓ చిన్న విన్నపం. అనుపమ ఇదివరకు కోరిన విధంగానే, వసతిగా వున్న ఓ రూము, వాళ్ళ ఆఫీసుకి దగ్గరగా చూసి ఏర్పాటు చెయ్యి. మీ యింట్లో వసతి సరిగా లేక ఈ ఏర్పాటు కాదని గమనించ ప్రార్థన. తను చెప్తే నువు వినవని నన్ను రాయ

మంది. అనుపమ రాంగానే ఏర్పాటేదో చూడు. నో అఫెన్స్ ప్లీజ్!

చిన్నారి చిట్టిపాప ఎల వుంది? వదినగారికి నమస్సులు, బ్రదర్, అనుపమ ఎక్కడ వున్నా, ఆ వూరిలో వున్నంతవరకు ఆమె యోగక్షేమాల బాధ్యత నీదేనని గుర్తు చెయ్యక్కర్లేదనుకుంటాను.

నీ
శ్రీధర్.

ఈ జాబు నాకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించిందని చెప్పక తప్పదు. అనుపమ ఒక్కతే విడిగా వుండటానికి ఒప్పుకోని శ్రీధర్ ఇలా రాశాడంటే ఏదో బలమయిన కారణం వుండివుండాలి. బహుశా అనుపమ మనసుకి కష్టం కలిగే సంఘటనలు ఏవో జరిగి వుంటే తప్ప ఆమెకూడా ఇలాటి నిర్ణయం తీసుకునేది గాదు.

హేమ ఆ ఉత్తరం చూసి అక్కడ పెట్టేసింది. "అనుపమ ఇలాటి నిర్ణయాన్ని ఎందుకు తీసుకుందంటావు? మనింట్లో తనకి ఏమీ లోపం జరగలేదు గదా?" అన్నాను.

"లోపం ఏముంది? బహుశా మనతోకంటే విడిగా వుంటేనే ఎక్కువ వీలుగా వుంటుం దనుకుందేమో?" అంది హేమ తల వంచుకుని లేసు అల్లుతూ.

"దేనికి వీలు? ఆఫీసుకా?" అన్నాను.

"అయుండచ్చు" అని లోపలికి వెళ్ళిపోయింది.

ఎందుకో ఈమధ్య ఇంటి వాతావరణం సరదాగా ఆత్మీయంగా వుండటంలేదు. ఆ మార్పు నా మనసు పసిగడుతూనే వున్నా, కారణం ఏమిటో తెలియటంలేదు.

హేమ చాలా సీరియస్‌గా వుంటోంది. శశి ధోరణికూడా నాకేమీ నచ్చటంలేదు. ప్రతివాళ్ళని అనుమానపు దృష్టితో చూడటం తప్ప మరోటి తెలియదు శశికి.

ప్రసాద్ ఈమధ్య మా యింటికి రావటంలేదు. బయట కనబడినా ముభావంగా ఒకటి రెండు మాటలు మాట్లాడి వెళ్ళిపోతున్నాడు. అనుపమ ఏదో బలమయిన కారణం లేందే ఇలాటి నిర్ణయాన్ని తీసుకునేది కాదు. వీటన్నిటికి కారణం ఏమిటో నాకు ఎంత ఆలోచించినా తెలియటంలేదు!

అనుపమ రావటం, విడిగా వెళ్ళిపోవటం రెండూ జరిగినాయి. ఎంత గుచ్చి అడిగినా అనుపమ మరో సమాధానం చెప్పలేదు. "ఏం లేదంటే నమ్మరేం! ఆ రూమ్ అయితే ఆఫీసుకి దగ్గర. నడిచి వెళ్ళిపోవచ్చు. పైగా రేఖ రూమ్మేట్ కూడా పెళ్ళిచేసుకుని ఈమధ్య వెళ్ళిపోయిందట. రేఖ తోడుంటుంది గాబట్టి భయం ఏమీ వుండదు" అంటూ నవ్వుతూనే సర్ది చెప్పటానికి ప్రయత్నించింది. దూరంమాట నిజమే అయినా మరేదో కారణం వుండివుంటుందని నాకు గట్టిగా తెలుసు. కానీ, అదేమిటో హేమ దగ్గర్నుంచి గానీ, అనుపమ దగ్గర్నించిగానీ తెలుసుకోలేకపోయాను.

ఊరంతా ఫ్లూ జ్వరాలు పట్టుకున్నాయి. హేమ, తరువాత నేను వరసగా పడక పెట్టేశాం. తగ్గినా వారంరోజుల తరువాతకూడా శరీరం దుర్బలంగా, నడవటానికికూడా ఓపిక లేనట్టుగా అయింది. అయినా శలవులేని కారణాన ఆఫీసుకి వెళ్ళక తప్పటంలేదు. అనుపమని చూసి అప్పుడే పదిరోజులు పైగా అయింది. ఆరోజు సాయంత్రం అటు వైపుగా వెళ్ళాను. రెండుసార్లు తలుపు తట్టినా జవాబే రాలేదు. బహుశా అనుపమ ఇంకా ఇంటికి చేరలేదేమోనన్న ఆలోచనతో వుండగా, ఇంటి ఆవిడ కబురు చేరేసింది. అనుపమ రెండు రోజుల్నించి జ్వరంతో లేవటం లేదట, అనుపమతోబాటుగా వుంటున్నమ్మాయికూడా శలవుమీద ఊరువెళ్ళి వారంరోజు లయిందట. ఇంటివాళ్ళే అనుపమని ఓ కంట కనిపెట్టి చూస్తున్నారట! హై టెంపరేచర్‌తో వదిలిన తీగలా మంచంలో పడివున్న అనుపమని చూసి మనసు ద్రవించిపోయింది.

అనుపమ అభ్యంతరాన్ని లెక్కచెయ్యకుండా టాక్సీలో ఇంటికి తీసుకువచ్చాను. ఆమెని పట్టుకు నడిపిస్తూ లోపలికి తీసుకువచ్చాను. హేమ మమ్మల్ని చూసి ఆశ్చర్యపోతూ బొమ్మలాగా నిలబడింది, అనుపమని విశ్రాంతిగా పడుకోబెట్టిన తరువాత హేమకి పరిస్థితి విడమర్చి చెప్పాను. డాక్టరుకోసం బయల్దేరాను జాగ్రత్తగా చూడమని హేమని హెచ్చరించి.

నాలుగు రోజులకిగానీ అనుపమ జ్వరం జారలేదు. హేమ కూడా జ్వరపడిన తరువాత బలహీనంగా వుండటంతో, ఇంటి పన్లతో, పాపతో సరిపోతూ వుండేది. అనుపమ మందు మాకులన్నీ నేనే చూసేవాడిని. నిద్ర సమయంలో ఆమెకి ఏదయినా అవసరం అవుతుందేమోనని, గదిబయట మంచం వేసుకుని పడుకునేవాడిని. హేమ కూడా ఇందుకేమీ అభ్యంతరం చెప్పలేదు. శశి, రాము చూడటానికి వచ్చినప్పుడు శశి, హేమని గుచ్చిగుచ్చి ప్రశ్నించడం వినుగనిపించింది.

"నువ్వో పిచ్చిదానివి వదినా. వాళ్ళ వాళ్ళకి ఓ కార్డు ముక్క రాసిపడేస్తే వచ్చి తీసుకువెళ్ళే వాళ్ళుగదా. అన్నయ్యకి రాత్రి పగలు ఈ చాకిరీ తప్పేదిగదా? అయినా కావాలని తెచ్చిపెట్టుకున్నదానికి ఎవరేం చెయ్యగలర్లే" అంది.

నాకు చర్రున కోపం వచ్చింది. హేమ మౌనం నా కోపాన్ని మరింత రెచ్చగొట్టింది. అనుపమ ఈ మాటలు విన్నదో లేదో తెలియదుగానీ, జ్వరతీవ్రతతో కళ్ళు మూసుకునిపడి వుంది.

హేమ ఆ రాత్రి వెక్కివెక్కి ఏడుస్తూ కనిపించింది గదిలో. నేను ఆత్రంగా హేమని దగ్గరకి తీసుకుంటూ, 'ఏమయింది హేమా? ఏమయినా బాధగా వుందా?' అంటూ అనునయించబోయినప్పుడు, హేమ చేతుల్తో నన్ను చుట్టేసి, నా గుండెలమీద తలవాల్చి, 'ఎందుకు నన్నింత అన్యాయం చేశారు? మీకేం అపకారం చేశాను? తనంటే అంత మనసున్నప్పుడు ఆవిడనే పెళ్ళిచేసుకోలేకపోయారు? మనసొక చోట, మనువొక చోట ఎవరికిమాత్రం సుఖం' అంటూ వెక్కివెక్కి ఏడ్చినప్పుడు, నేను మూఢుడిలా హేమ ఏమంటుందో కూడా తెలుసుకోలేనంతటి అయోమయావస్తకి లోనయ్యాను,

"ఏమిటి హేమా నువ్వనేది?" అన్నాను.

హేమ నా మాటలు పూర్తిగాగుండానే దెబ్బతిన్న తాచులా లేచింది. 'ఎందుకింకా ఈ నాటకం? ఎవరికి తెలియదనుకుంటున్నారు? శశి నా కంతా చెప్పింది. చెప్పండి ఎందుకిలా చేశారు? ఆవిడంటే అంత ప్రేమ వున్నప్పుడు మీ వాళ్ళని ఎదిరించయినా చేసుకుని వుండాల్సింది. ఇప్పుడీ నాటకం ఎందుకు?" బాణం దెబ్బకి విలవిల

లాడే పక్షిలా, 'హేమా, హేమా,' అంటున్న నా పిలుపుని ఆమె లెఖచెయ్యలేదు. ఎర్రబడిన మొహంతో రోషంగా చూస్తూ దూరంగా జరిగింది.

షాక్‌లోంచి తేరుకున్న నేను 'హేమా' అంటూ గట్టిగా అరిచాను. హేమ నా కోపాన్ని లెక్కచెయ్యలేదు. నిరసనగా, రోషంగా చూసింది.

"ఎందుకంత ఖంగారు. నాకు తెల్సిపోయిందనా? ఈ అనుపమేగా మీ ఒకనాటి ప్రాణప్రియురాలు కిరణ్! మీమీద ప్రేమని వదులుకోలేకేగా ఆవిడ ఉద్యోగం వంకతో వచ్చి ఇక్కడ జేరింది? ఆవిడ ఇప్పటివరకు పెళ్ళి చేసుకోకుండా వుండిపోయింది మీకోసం గాదూ? ఇంట్లో మీ సరసాలకి నేను అడ్డుగా వున్నాననేగా ఆవిడ బయటగది తీసుకువుండటం? ఆవిడకి చీరెలు, సారెలు, మందులు మాకులు.... ఛీ ఛీ."

హేమ మాటలు పూర్తికాకుండానే చెంప ఛెళ్ళుమంది. హేమని మూడేళ్ళ కాపురంలో చెయ్యి చేసుకోవటం ఇదే ప్రథమం.

హేమ చేతుల్లో మొహం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. నాకోపం ఒక్కసారిగా దిగిపోయింది. నిస్సహాయంగా కుర్చీలో కూలబడ్డాను. నేనేనా హేమని కొట్టింది? ఏనాడూ చెయ్యనిపని చేశాను ఆవేశంలో. కానీ ఎంత అభాండం! శశి చెప్పిందా? ఏమని? కిరణ్.... కిరణ్ మైగాడ్. ఆనాడు నేను శశికి చెప్పిన కట్టుకథ నిజమని నమ్మిందన్నమాట! ఎంత పొరపాటు జరిగింది? శశి నిజంగా నమ్మాలనేగా నే చెప్పింది? భగవాన్! ఇంత అనర్థానికి కారణం నేనే నన్నమాట?

నువు వూహించినవన్నీ రామంలో లేవని వాడి జీవితాన్ని నరకం చెయ్యకు తల్లీ. దొరికిన జీవితంతో తృప్తిపడి వాడిని సుఖపెట్టమని నేను చెప్పదల్చుకున్న మాటలనే ఓ కథగా అల్లి, నా జీవితంలోని ఓ ప్రేమఘట్టంలా శశి కళ్ళముందు చిత్రించాను. ఎందుకంటే ఆడవాళ్ళ మనసుల్లో ప్రేమకథలు గాఢంగా నాటుకుంటాయి అన్న అభిప్రాయంతో! కానీ అందులోని సారాన్ని శశి గ్రహించిందో లేదోగానీ, పాత్రధారుల్ని మాత్రం బాగా జ్ఞాపకం పెట్టుకుంది. యాదృచ్ఛికంగా అనుపమ రావటం, శశి దృష్టికి నా కథని పోల్చుకునే అవకాశం కలిగింది. హేమ ప్రవర్తనలోని మార్పుకి శశి బోధే కారణం అన్నమాట! అనుపమ విడిగా వెళ్ళటం కూడా దీని ఫలితమే అయ్యుంటుంది. సూటిపోటి మాటలతో ఆ పిల్లని ఎలా గాయపరచి వుంటారో తల్చుకుంటే నాకు భయం వేస్తోంది. అనుపమ అంతగా ఇష్టపడే ప్రసాదు కూడా ఈమధ్య ముభావంగానే వుంటున్నాడు. ఇదంతా నా కారణంగానేనా? మైగాడ్!

ఇంత జరిగిన తరువాత హేమ నా మాటల్ని నమ్ముతుందన్న ఆశలేదు. అయినా హేమ ఆవేశం తగ్గిన తరువాత జరిగినదంతా వివరంగా చెప్పాను. ఎలాటి మార్పులేకుండా నే చెప్పిందంతా నేలచూపు చూస్తూ వింది.

"నే చెప్పిందంతా నిజం హేమా. నమ్ము. ఈ కష్టసమయంలో


# దీపావళి శుభ సందర్భంగా

| | | | |
|---|---|---|---|
| **శరత్ సాహిత్యం**—16 సంపుటాల పూర్తి సెట్టు | 210-00 | ఆత్మ బంధువు—పి. వరలక్ష్మి | 4-50 |
| గాజు బొమ్మలు—మాదిరెడ్డి సులోచన | 7-00 | షేక్స్‌పియర్ రచనలు సవిమర్శక ప్రశంస—గిడుగు వెంకట సీతాపతి | 15-00 |
| చిల్లర దేవుళ్ళు—దాశరథి రంగాచార్య | 7-00 | నవ మేధావి నార్ల—గొర్రెపాటి వెంకట సుబ్బయ్య | 20-00 |
| పాలమ్మాయి ప్రేమ కథ—చలం | 7-50 | నక్షత్రాలు—వై వియల్యన్ | 2-50 |
| ఎందరో మహానుభావులు—ఎస్. యూస్సిరాణి | 6-00 | సమాధి కడుతున్నాం చందా లివ్వండి—పి. వెంకటేశ్వరరావు | 4-00 |
| మ్యూజింగ్స్—చలం | 20-00 | మరో శవం పుట్టింది—శశిమోహన్ | 2-00 |
| ప్రేమ లేఖలు—చలం | 11-00 | ఈ రోజు బ్రాకెట్—కారెపు అప్పలస్వామి | 2-00 |
| గీతాంజలి—చలం | 7-50 | జాతక కథలు— | 24-00 |
| విచలిత—పవిన్ | 6-00 | మంచి తనం మరోసారి చచ్చింది—శశిమోహన్ | 2-00 |
| అశోక వనం—తూలికా భూషణ్ | 6-00 | | |
| గృహిణి—సీతంరాజు | 10-00 | | |

వి వ ర ము ల కు :

ఫోన్ : 72186
దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,
కాంగ్రెస్ ఆఫీసురోడ్,
విజయవాడ-2.

దేశీ బుక్ హౌస్,
బుక్ సెల్లర్స్,
నారాయణ గూడా,
హైదరాబాద్-29.

ఆ అమాయకురాలికి బాధ కలగనివ్వను. శ్రీధర్‌కి నేనిచ్చిన మాట నిలబెట్టుకోనీ" అన్నాను హేమ చేతులు పుచ్చుకుని అనునయంగా.

హేమ నా మాటలు నమ్మిందో లేదో తెలియదు. తదేకంగా నా వైపు రెండు క్షణాలు చూసి, కళ్ళు తుడుచుకుని లేచి వెళ్ళిపోయింది. నేను అలా ఎంతసేపు కూర్చుండిపోయానో నాకే గుర్తు లేదు.

అనుపమకి జ్వరం పూర్తిగా తగ్గిపోయేవరకు నా ప్రాణాలు భయంతో కంపిస్తూనే వున్నాయి. హేమకి ఏ క్షణంలో ఎలాటి ఆవేశం ముంచుకొస్తుందోనని. కానీ భగవంతుడి దయవల్ల హేమ ఎలాటి రభస చెయ్యలేదు. కానీ మౌనం మాత్రం వదల్లేదు.

అనుపమ మాకు కలిగించిన శ్రమకి నొచ్చుకుంటూ, కృతజ్ఞతలు తెలిపి తన రూముకి వెళ్ళిపోయింది. అనుపమని దిగబెట్టి వచ్చి నిశ్చింతగా గాలి పీల్చుకున్నాను. కృతజ్ఞతగా హేమని దగ్గరకి తీసుకోబోయాను. హేమ నా చేతుల్ని తప్పించుకుంటూ దూరంగా జరిగింది. 'హేమా' అంటూ చేయి పట్టి నా వైపు తిప్పుకోబోతే, ఆ కళ్ళనించి మంచి ముత్యాల్లాగా అశ్రు బిందువులు రాలిపడ్డాయి. హేమ నా మాటని మన్నించి రాద్ధాంతం చెయ్యలేదు గానీ. నా మాటల్ని మాత్రం నమ్మలేదు! నా శక్తినంతా ఎవరో లాగేసినట్టుగా నిస్త్రాణగా కూర్చుండిపోయాను.

శ్రీధర్‌కి అనుపమ సుస్తీ చేసిన సంగతీ, ఆమె కోలుకున్న వైనం గురించి రాసి పోస్టుచేశాను. రోజూ సాయంత్రంపూట ఆఫీసునించి వస్తూ పళ్ళు తీసుకువెళ్ళి ఇచ్చి, అనుపమని చూసి వస్తూనే వున్నాను. ఈమధ్య ఎక్కడా ప్రసాద్ జాడే కనిపించటంలేదు. ఆ సంగతి అనుపమని అడిగినప్పుడు మౌనంగా నవ్వి "తెలియదంది". కానీ ఆ కళ్ళల్లో బాధని నేను గుర్తించాను.

నాలుగు రోజులుగా ఈ విషయమే ఆలోచిస్తున్నాను. వీళ్ళందరి మనసుల్లో, ముఖ్యంగా ప్రసాద్ మనసులో వున్న అపోహలన్నిటినీ ఎలా పోగట్టగలనా అని. శ్రీధర్ రెండు రోజుల్లో అనుపమని చూడటానికి వస్తున్నట్టుగా రాశాడు. ఆ విషయం తెలుపుదామని అటువైపుగా వచ్చాను. నేను గది తలుపు నెట్టబోతుంటే లోపల్నించి ప్రసాద్ గొంతు వినిపించింది. నేను అప్రయత్నంగా అక్కడే ఆగిపోయాను.

"ఎందుకు ఖబురు చేశావు!" అంటున్నాడు ప్రసాద్. ఆ గొంతులో ఎంతో కోపం, మరెంతో కసి.

"మీరీమధ్య నన్ను యెందుకు తప్పించుకు తిరుగుతున్నారో తెల్సుకుందామని" అనుపమ చాలా మెల్లగా, మృదువుగా అంది.

"నేను తప్పించుకు తిరుగుతే మాత్రం ఏంలే! నువ్వు కావాలనుకునేవాళ్ళు చాలామందే వున్నారుగదా!"

"ప్రసాద్ నా నేరమేమిటో చెప్పకుండా ప్రతివాళ్ళు నన్నిలా హింపిస్తున్నారెందుకు? నేనేం తప్పు చేశాను?" అనుపమ గొంతు దుఃఖంతో నిండి బాధగా పలికింది.

ప్రసాద్ నవ్వాడు. కానీ విన సొంపుగా లేదు.

"పరాయివాళ్ళమీద, నేరాలు, అభియోగాలు మోపటం నాకు ఇష్టం వుండదు అనుపమా."

"నేనంత పరాయిదాన్నయిపోయానన్నమాట" అనుపమ ఏడుస్తున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది.

"ఒకప్పుడు నా సొంతం చేసుకోవాలనే అనుకున్నాను అనుపమా! కానీ నువ్వు మరొకరికి సొంతం అని తెల్సి స్నేహంగా విడిపోవటం మంచిది కాదూ?"





11, Sunkurama Chetty St, MADRAS-1

"నా అపరాధమేమిటో చెప్పు ప్రసాద్? ఎందుకు నన్నిలా ఏడిపిస్తావు?" అనుపమ గొంతు దీనంగా, వేడికోలుగా వుంది. నా గుండెలు దడదడలాడుతున్నాయి.

"నా నోటితోనే చెప్పించాలని ఎందుకు ప్రయత్నిస్తావ్? ప్రతి వాళ్ళూ కోడై కూసే మాట నీ వరకు రాలేదంటే నేను నమ్మను."

"ఒట్టు ప్రసాద్, నాకు తెలియదు. దయచేసి చెప్పు" అనుపమ ఏడుస్తోంది.

ప్రసాద్ సహనం నశించిపోయినట్టుగా అరిచాడు. "ఏమనా? నువ్వు విశ్వం ఒకరికొకరు మనసు ఇచ్చి పుచ్చుకున్నారని, ఏ శాప వశాన్నో విడిపోయారని, అతన్ని వదల్లేక నువ్వు వుద్యోగం నెపంతో వాళ్ళింట్లో చేరావని...."

"ప్రసాద్!" అనుపమ వేసిన కేకకి కంపించిపోయాను. నేల పట్టుతప్పుతున్నట్టనిపించింది.

"ఛీ, ఛీ! ఇంతటి అభాండం వేస్తావా? నువ్వింత అల్ప మనస్కుడివనుకోలేదు. నీ మనసు వేరే చోటకి మళ్ళిన విషయాన్ని ఈ విధంగా కప్పిపుచ్చుకోవాలనుకుంటున్నావా? సిగ్గులేదూ? ఒక ఆడ పిల్లమీద ఈ విధంగా నిందా ప్రచారం చెయ్యటానికి" అనుపమ గొంతు శివతాండవంలాగా నాట్యమాడుతోంది నిప్పులు కక్కుతూ.

ప్రసాద్ హేళనగా నవ్వాడు. "నువ్వు గొంతు చించుకున్నంత మాత్రాన నిజం అబద్ధంగా మారదు అనుపమా, శశి నా కంతా చెప్పింది. నా కళ్ళతో నేను స్వయంగా అనేక తడవలు గమనించాను. ఇంకా నమ్మద్దంటావా?"

"శశి చెప్పిందా; ఏమని?" అనుపమ అపనమ్మకంగా, ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"ఏమనా? విశ్వం తన నోటితో చెప్పిన కథ. అతను యూనివర్సిటీలో చదివే రోజుల్లో నువ్వు అతను ప్రేమించుకోలేదూ? సినిమాలకి, షికార్లకి తిరుగలేదూ? పెళ్ళి చేసుకుందాం అనుకోలేదూ? వాళ్ళ వాళ్ళు ఒప్పుకోని కారణాన అతను మరో అమ్మాయిని పెళ్లాడినా, ఒకళ్ళనొకళ్ళు మర్చిపోలేక, అతనిమీది వ్యామోహంతో వుద్యోగం నెపాన వచ్చి వుండలేదూ? ఎందుకు అనూ నన్నిలా నమ్మించి మోసం చేశావు? నిన్ను మనసారా ప్రేమించిన పాపానికి నన్నీవిధంగా శిక్షిస్తావా?"

నా గొంతు పొడారిపోయింది. తల గిర్రున తిరగసాగింది. ప్రసాద్ విగ్గతీస్తున్నట్టుగా ప్రశ్నిస్తున్న ఒక్కొక్క వాక్యం వాడి బాకులా నా గుండెల్లోంచి దూసుకుపోతోంది. నిలవలేక పడిపోతానేమో నన్నట్టుగా తలుపు గట్టిగా పట్టుకున్నాను.

"ఈ విషయాలన్నీ విశ్వం శశికి చెప్పాడా?" అనుపమ అపనమ్మకంగా, అమాయకంగా అడిగిన ప్రశ్నకి సిగ్గుతో క్రుంగిపోయాను.

"ఆహా, స్వయంగా. కావాలంటే శశినడుగు, హేమ నడుగు. వూళ్ళో ప్రతి ఒకళ్ళని అడుగు. ఎవరం నా చెప్తారు!" ప్రసాద్ గొంతు కసిగా ఆవేశంగా పలికింది.

ఆ తరువాత సమయాన్ని మింగిన నిశ్శబ్దం అతి భయంకరంగా వుంది. ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ అనుపమ యెంతో మెల్లగా అడిగింది.

"ప్రసాద్, నువ్వూ ఈ విషయాన్ని నమ్ముతున్నావా?"

నా సర్వశక్తులు కేంద్రీకరించి ప్రసాద్ జవాబు వినటానికి సిద్ధమయ్యాను.

"అవును నమ్ముతున్నాను. సాక్ష్యపూర్వకంగా నమ్ముతున్నాను. అడుగో నీకు కావల్సినవాడు అరగంటనుండీ తలుపుచాటున నిలబడి అంతా వింటున్నాడు. చాలా? ఇంకేమయినా చెప్పాలా?" ప్రసాద్ విసురుగా తోసిన తలుపు నా నుదుటికి తగిలి చైతన్యరహితమయిన శరీరం జాగ్రదావస్థకి వచ్చింది.

సుడిగాలిలా దూసుకుపోయిన ప్రసాద్‌ని విమూఢుడనై చూస్తూండగానే అనుపమ వేసిన తలుపులు శబ్దంచేస్తూ మూసుకున్నాయి. తలుపుతట్టి అనుపమని పిలిచే ధైర్యంగానీ, శక్తిగానీ నాకా క్షణంలో లేదు.

ఎలా ఇంటికి వచ్చానో, ఎప్పుడు నిద్రపోయానో నాకే తెలియదు. హేమ కంగారుగా తట్టి లేపుతుంటే, విడివడని కళ్ళు తెరవటానికి ప్రయత్నిస్తూ లేచాను.

హేమ కళ్ళవెంట నీళ్ళు కారుతున్నాయి. "అనుపమ....అనుపమ...." అంటూ ఏడుస్తోంది.

"ఏమయింది?" అన్నాను ఒక్క ఉదుటున లేస్తూ.

నేను వెళ్ళేసరికి అంతా ముగిసిపోయింది. అనుపమ నిశ్చలంగా, నిశ్చింతగా నిద్రపోతున్నట్టుగా వుంది. అది శాశ్వత నిద్రని గ్రహించిన నాకు ఏడుపుకూడా కరువే అయింది. అప్పుడే వచ్చిన శ్రీధర్ ఈ దృశ్యాన్ని చూస్తూ, అపనమ్మకంగా, కలేమోనన్న భ్రాంతితో ఒక్కొక్క అడుగే వేస్తూ చెల్లెలి చేతిని తన చేతిలోకి తీసుకుని, కెవ్వున కేకవేసి పడిపోయాడు.

"అనుపమా, ఎందుకమ్మా ఇలా చేశావు? ఇంత కఠినంగా శిక్షించావా నా తప్పుని? ఇంత బేలమనసని ఎలా తెలుసమ్మా నాకు. నలుగురాడపిల్లల్లాగా చదివింది చాలక నీ కాళ్ళమీద నువ్వు నిలబడాలనుకున్నావే; నీ మనసుకి నచ్చినవాడిని ఎన్నుకోవాలనుకున్నావే; నువ్వెంతో ధైర్యసాహసాలు గలదానివనుకున్నాను. విచక్షణా వివేకం కలదానివనుకున్నాను. కాని, కానీ....ఈ నీలాపనిందలకి జడిసి ఈ లోకంనుంచే నిష్క్రమించేంత అమాయకురాలివనుకోలేదు. నీ యోగక్షేమాల బాధ్యత నామీదుంచిన శ్రీధర్‌కి నేను జవాబు చెప్పను తల్లీ!

నన్ను దోషిగా నిలబెట్టి నువ్వు తప్పుకున్నావా? నాకొక్కసారి మాట్లాడే అవకాశాన్నయినా ఇవ్వకూడదనుకున్నావా? ఎలా ఈ భారాన్ని జీవితమంతా మోసుకుంటూ తిరిగేదమ్మా అనుపమా? నీలాంటి చెల్లెళ్ళు, అక్కలు, తల్లులు ఎందరో వుంటారు తల్లీ, వారందరికీ ఇది పరిష్కారమార్గం కారాదే; జీవితం ఎంతో విలువయింది దేవుడిచ్చిన భగవంతుడి వరాన్ని మనం పరిగ్రహించాలేకానీ తిరస్కరించటం కాదమ్మా!

శ్రీధర్, నన్ను క్షమించరా, నువ్వు నామీదుంచిన బాధ్యతని నిర్వహించలేకపోయాను. మైడియర్ ఫ్రెండ్, ప్లీజ్ ఫర్ గివ్ మీ. నువ్వు నన్ను క్షమించినా నన్ను నేను క్షమించుకోలేనురా!" ***